# కిడ్నాప్

## - టి.ఎస్. హరగోపాల్

''కుట్టి రెండురోజులనుంచి కనబడడంలేదు'' హైదరాబాద్ నుంచి వస్తూనే పిడుగులాంటి వార్త. బ్రీఫ్‌కేస్ అక్కడే పడేసి అలాగే శేఖర్ వాళ్ల ఇంటికి వెళ్లిపోయా.

నన్ను చూస్తూనే చిన్నపిల్లాడిలా కౌగలించుకుని ఏడ్చాడు శేఖర్.

శేఖర్ భుజం తట్టి ''కంగారుపడకు. దొరుకుతుంది. మేమందరం వున్నాముగా వెతకడానికి''

శేఖర్‌ని, అతని భార్య శకుంతలని చూసి నాకూ కంటి వెంట నీళ్లు ఆగలేదు.

చాలా విషాదకరంగా వుంది ఆ ఇంటి వాతావరణం.

నిశ్శబ్దాన్ని చీలుస్తూ ''ఏం జరిగింది?'' అని అడిగా.

''ఏమో! మొన్న సాయంత్రం నుంచి కనబడడంలేదు. ఆరుగంటలకు ఎవరో పిలిచినట్లుగా బయటకు వెళ్లింది'' శకుంతల సమాధానం చెప్పింది.

''ఎవరో తెలిసినవాళ్లు పిలువకపోతే ఏడేళ్లొచ్చిన పిల్ల బయటకు ఎందుకు వెళ్తుంది?'' శేఖర్ అన్నయ్య రామం అన్నాడు.

''పోలీస్ కంప్లయింట్...''

''ఇచ్చాం. నీ ఫ్రెండే ఇన్‌స్పెక్టర్ జాన్''

''కనుక్కుందాం''

మెదడు శూన్యంగా మొద్దుబారినట్టుగా వుంది. శకుంతల ఇచ్చిన కాఫీ త్రాగి ఇంటికి వచ్చా.

''మామయ్యా! మామయ్యా'' అంటూ వెంట తిరిగే కుట్టి గుర్తుకొచ్చి దుఃఖం ఆగటంలా-

''భగవాన్! కుట్టికి ఏమీ కాకుండా చూడు'' మనసులో ప్రార్థించుకున్నా.

స్నానంచేసి ఫ్రెషప్ అయి శేఖర్‌ని తీసుకుని పోలీస్‌స్టేషన్‌కి వెళ్లా. రామం కూడా వెంట వచ్చాడు.

''అన్ని కోణాల నుంచి పరిశీలిస్తున్నాం రవి. వంటిమీద బంగారం కోసం ఎత్తుకుపోయారా? లేక బాంబే గ్యాంగు పనా? ఏమీ క్లూ దొరకడంలేదు''

''ఎవరో పిలిచినట్లుగా బయటకు వెళ్లిందని అంటున్నారు. తెలిసినవాళ్లే పిలిచి వుండవచ్చుగా'' రామం అన్నాడు.

రామం వైపు చూశా. 'కాదంటావా?' అన్నట్టుగా వుంది ఆ చూపు.

''మీకు ఎవరితోనైనా గొడవలున్నాయా? ఇంటా బయటా అన్నదమ్ములు, అప్పచెల్లెళ్ళు, బావమరుదులు...''

''అలాంటివేమీలేవు'' శేఖర్ సమాధానం చెప్పాడు.

ఇన్‌స్పెక్టర్ జాన్ సహనం నశించినట్లుగా ''పోలీసులు దేవుళ్లు కాదండీ. మీరు ఏ క్లూ ఇవ్వకపోతే ఏమీ చేయలేం. డాక్టర్ దగ్గరకెళ్లి కడుపునొప్పి దాచి తలనొప్పికి మందు ఇవ్వమంటే తలనొప్పికే మందు ఇస్తాడు. కడుపునొప్పి తగ్గదు'' అన్నాడు.

''కోపం తెచ్చుకోకుండా సాయం చేయ్ జాన్'' అన్నాను అర్థింపుగా.

శేఖర్ ఇంటికొచ్చాం. శకుంతల కాఫీ ఇస్తూ అంది ''ఎదురుగా మామ్మగారు చెబుతోంది. ఆ రోజు చీకట్లో నీడన ఎవరో కనబడ్డారని. ఎవరూ అని అడిగితే ఒక్క అడుగు ముందుకు వేశాడని, పక్కగా స్కూటరుందిట. ఎవరోలే అని పట్టించుకోలేదట''

''అన్నయ్యకేదీ కాఫీ?'' శేఖర్ అడిగాడు.

''గుమ్మంలోనుంచే ఇంటికి వెళ్లారుగా'' అంది శకుంతల.

ఫోన్ మోగింది.

శేఖర్ తీసుకున్నాడు.

''హలో...హలో... ఎవరు మీరు? హలో...హలో''

''ఎవరు శేఖర్? ఏమిటి?''

''ఎవరిదో ఫోను. మీ అమ్మాయి ఎక్కడుందో నాకు తెల్సు అన్నాడు. ఫోను పెట్టేశాడు''

శకుంతల ఒక్కమారుగా ఏడ్చేసింది.

''ఎవరో కిడ్నాప్ చేసి ఫోన్ చేసుంటారు. డబ్బు కోసం అయ్యుంటుంది. ఎంతైనా ఇచ్చేసి చిట్టితల్లిని పట్టుకురండి. అన్నయ్యా! నువ్వు పోలీసులకు చెప్పి ఎలాగైనా అమ్మాయిని వెతకమను''

''ధైర్యం తెచ్చుకో అమ్మా! ఎక్కడో క్షేమంగానే వుందిగా'' అని జాన్‌కి ఫోన్ చేశా.

జాన్ పదినిముషాల్లో ఆఘమేఘాలమీద వచ్చాడు.

''తెలుగులోనే మాట్లాడడంటే బొంబాయి గ్యాంగులు కావు. నగల కోసం ఎత్తుకుపోతే వంటిమీద బంగారం లాక్కుని వదిలేస్తారు. ఇది మీరంటే ఎవరో గిట్టనివాళ్లు మిమ్మల్ని ఏడిపించడానికి చేస్తున్నదే. ఇంటా బయటా ఏమైనా గొడవలుంటే అవి ఏమిటో చెబితే ఆ కోణంలో ఆలోచించవచ్చు''

''నాకు ఎవరితోనూ గొడవలు లేవు. అందులోనూ పిల్లను ఎత్తుకుపోయేంత గొడవలు లేవంటే మీరు వినరే ఇన్‌స్పెక్టర్‌గారూ'' శేఖర్ ఒక్కమారుగా అరిచాడు.

ఇంతలో పదేళ్ల కుర్రాడు వచ్చాడు.

''కుట్టి స్కూటర్ వెనుక కూర్చుని వెళ్లడం చూసా కామయ్యతోపు రోడ్డువైపు స్కూటర్ తిరిగితే నన్ను చూసి చేయి ఊపింది''

ఇదో కొత్త మలుపు!

''మీరు రెండు రోజులు ఇద్దరు కానిస్టేబుల్స్‌ని స్పేర్ చేస్తే మేమే ఫాలో అవుతాం జాన్'' అన్నా ధైర్యం చేసి.

జాన్ వెంటనే వప్పుకున్నాడు.

సాయంత్రం నాలుగు గంటలకు ఇద్దరు కానిస్టేబుల్స్ వచ్చారు.

కామయ్యతోపు సెంటర్ నుంచి ఏలూరువెళ్లే రోడ్డు ఎక్కాం.

దారి పొడుగంతా ఎంక్వయిరీ చేసుకుంటూ పోతున్నాం. నాలుగు కిలోమీటర్ల తరువాత ఆంజనేయస్వామి విగ్రహం వున్న ఎత్తు గడపల వేదిక వుంది. అక్కడ ఆగాం.

పంపులో నీళ్లు తాగుతున్నా.

''మొన్న స్కూటర్‌మీద వెళ్తున్న ఒకతను పిల్ల ఇక్కడ ఆగారు. ఆ పిల్ల దాహం వేస్తోందంటే తొందరగా త్రాగమన్నాడతను.'' ఓ ముసలివాడు చెబుతున్నాడు.

''ఎంతసేపున్నారు?''


''త్రాగి వెంటనే వెళ్లిపోయారు''

మేం ముందుకు సాగాం. ఏలూరు రోడ్డు వచ్చింది. ఏలూరు వైపుగా వెళ్లాం.

ఎడమ చేతివైపు డాబా గార్డెన్స్ వుంది. ఓ కప్పు టీ త్రాగాలని అనిపించి ఆగాం. మాతో వచ్చిన కానిస్టేబుల్స్ సహజరీతిలో ఎంక్వయిరీ మొదలుపెట్టారు. టీ త్రాగుతూ వింటున్నా.

ఓ సర్వర్ చెబుతున్నాడు ''ఆ రోజు ఒక పాపను తీసుకుని ఒకతను స్కూటర్‌మీద వచ్చాడు. ఆ మూలగా బెంచీపై కూర్చుని అన్నం తింది ఆ పాప. అతను అసహనంగా కనబడ్డాడు. ఎందుకంటే నేనే నెమ్మదిగా తిననివ్వండి సర్ అన్నా. ఆ తర్వాత ఆ ఇద్దరూ ఏలూరువైపు వెళ్లారు''

''అంత కర్రెక్ట్‌గా గుర్తుంచుకుని చెబుతున్నావు నీకు తను తెలుసా?'' కానిస్టేబుల్ కటువుగా అడిగాడు.



నా
మనస్సు చివుక్కుమంది.

''అతనికి తెలిసినది గుర్తున్నంతవరకూ చెప్పాడు''

''మీరూరుకోండి సార్. రెండు తగిలిస్తే మిగిలిన విషయాలు బయటపెడతాడు.''

పోలీసుల అనవసర, అనుమానపు మనస్తత్వం నాకు చిరాకేసింది.

''బాబూ! ఆ మనిషిని గుర్తు పట్టగలవా?''

''ఖచ్చితంగా చెప్పలేనుగానీ గుర్తు పట్టడానికి ప్రయత్నిస్తా''

''ఎవరిని చూపించి గుర్తు పట్టమంటారు?'' కానిస్టేబుల్ నవ్వుతూ అడిగాడు.

''నిజమే! ఎవరిని గుర్తు పట్టడం. అనుమానించదగ్గ వ్యక్తులులేరు. ఏలూరు రోడ్డుమీద ఇంత దూరం వెళ్లడం...''

కాసేపు
అందరం మదనపడ్డాం. చివరకు చేసేదిలేక వెనుదిరిగాం.

ఇంట్లో మగతనిద్ర పోతుంటే శేఖర్‌నుంచి ఫోన్ వచ్చింది.

''రవీ! ఎవరో ఫోన్ చేశారు. మీ అమ్మాయి శవం గుడివాడ కాల్వలో ఊరి బయట వుంది. వెదుక్కోండి అని. నాకేదో భయంగా వుంది. నువ్వు వెంటనే వచ్చేయ్''

ఇన్‌స్పెక్టర్ జాన్, నలుగురు కానిస్టేబుల్స్‌ని వెంటేసుకుని వచ్చాడు. పదిమందిని వెంటేసుకుని అందరం కలిసి వెళ్లాం.

కాల్వలో దిగి వెతికారు.

టెన్షన్ పెరిగిపోతోంది. నిజంగా కొట్టి చంపారా? ఎవరు చంపారు?

చంపితే ఎందుకు ఫోన్ చేస్తారు? ముక్కుపచ్చలారని బిడ్డని చంపడానికి చేతులెలా వచ్చాయి?

ఇదంతా నిజమా? కలా?

కాదని రుజువైతే ఎంత బావుండును?

కుట్టి దొరికితే ఎంత బావుండును?

''ఇదేదో ఫాల్స్‌కాల్'' జాన్ అన్నాడు.

''ఫాల్స్ కాల్ అని ఎలా కొట్టేస్తారు? మీ పద్ధతిలో పరిశోధన చేసి పిల్లని కనుక్కోరు. ఎవరో ఫోన్ చేసినట్టుగా ఓపిగ్గా వెతకరు?'' రామం కూడా కాల్వలోకి దిగాడు.

నేను, జాన్, శేఖర్ రోడ్డుమీద నిలబడ్డాం.

''శవం దొరికింది'' అంటూ రామం పిల్లని బయటకు తీశాడు.

చేతులమీద ఎత్తుకుని కుట్టి శవం ఒడ్డుకు చేర్చారు రామం. శేఖర్ శవంమీదపడి భోరున ఏడ్చాడు.

హృదయ విదారక దృశ్యం అది.

శవం పాలిపోయి వుంది.

భరించలేని వాసన.

రామం శేఖర్‌ని కావలించుకుని ''ఊరుకో తమ్ముడూ. ధైర్యం తెచ్చుకో'' అన్నాడు.

''పోస్టుమార్టం చేసి బాడీ మీకప్పగిస్తాం'' అన్నాడు జాన్.

''వద్దు...వద్దు. కుట్టిని ముక్కలుముక్కలు చేయొద్దు. నా చిట్టితల్లిని కోయవద్దు'' శేఖర్ వెక్కివెక్కి ఏడుస్తూ అన్నాడు.

''జాన్! ఇంకా పోస్టుమార్టం ఏమిటి? ముందు ఇక్కడి నుంచి కదిపే ప్రయత్నం చేద్దాం'' అన్నాను.


కుట్టి శవం తీసుకుని విజయవాడ బయలుదేరాం.


★★★

రెండు రోజులు గడిచాయి.

పోలీసులు ఇన్వెస్టిగేషన్ చేస్తూనే ఉన్నారు.

ఒక డైరెక్షన్ వుంటేగా కేసుకి మూలాం దొరికేది. నేను ఆఫీసు మాని నిర్లిప్తంగా పడుకుంటున్నా. కుట్టి



చనిపోయిందన్న నిజాన్ని జీర్ణం చేసుకోలేకపోతున్నా.

మూడురోజులు గడిచాయి.

భోజనం చేసి నిద్రపోయా. నాలుగు గంటలకి మెలకువ వచ్చింది. పక్కనే ఏదో ఇంగ్లీషు మాగజైన్ వుంటే టీ తాగుతూ చదువుతున్నా.

అమెరికన్ కల్చర్ మీది వ్యాసమది. అమెరికన్స్ పర్వర్టెడ్ మైండ్స్ గురించి.

''ఇట్ మే బి ఇల్లాజికల్. బట్ నాట్ ఇమ్మోరల్. దటీజ్ టుడేస్ అమెరికన్ కల్చర్''

న్యాయబద్ధం కాకపోవచ్చు, అందులో అవినీతి లేదు.

ఒక గర్భిణీ స్త్రీని చంపి కడుపులో బిడ్డని కన్నబిడ్డలా సాకితే ఆమె హంతకురాలు కావచ్చు. కానీ ఆమె ఓ తల్లిగా ప్రేమమూర్తి. ఆమె చేసింది చట్టరీత్యా నేరం. కావచ్చు. మానవతావాదంతో చూస్తే ఆమె చేసింది న్యాయబద్ధమే.

'నేరం నాది కాదు ఆకలిది' అన్న నానుడి అమెరికాలో ప్రబలిపోయింది.

ఇది ఓ కొత్త అమెరికన్ సంస్కృతి. అవినీతిమయమైనా న్యాయబద్ధమైతే చట్టరీత్యా తప్పుకాదు.

వింతగా వుంది. యుగధర్మం. మార్పు అమెరికాలో ప్రారంభించినట్లుగా వుంది.

వ్యాసం అంతా చదివితే ఏదో హిప్నటైజ్ చేసినట్లుగా వుంది. కాసేపు ట్రాన్స్‌లోకి వెళ్లా.

ఈ లోకంలోకి వచ్చేసరికి మెదడు శూన్యం అయిపోయింది. ఇంకో టీ తాగా. బుర్ర పని చేయడం మొదలుపెట్టింది.

★★★

కాలింగ్‌బెల్ నొక్కాను.

ఒక క్షణానికి రామం తలుపు తెరిచాడు.

''రా రవీ. ఈ టైంలో...''

''తోచక వచ్చాను. మా అక్కయ్య...''

''శేఖర్‌వాళ్ల ఇంటికి వెళ్లింది.''

''అందుకేనా ఈ...''

''మనసేం బాగాలేదు. రా... నువ్వూ జాయిన్ అవు'' గ్లాసుతీసి ఐస్ క్యూబ్ వేశాడు.

''జస్ట్ కంపెనీ. ఎక్కువ వద్దు'' అంటూ గ్లాసులో కొద్దిగా రమ్ పోశా.

''కుట్టిని అంత దారుణంగా ఎవరు చంపారో''

''...''

''నగల కోసం కాదు''

''శేఖర్ మీద పగ ఏమైనా?''

''తమ్ముడిమీద కోపం ఎవరికుంటుంది?''

''స్నేహితులు''

''వాడికంత స్నేహితులు ఎవరూలేరు. శత్రువులు లేరు''

''చుట్టాలు, భార్య తరపు వాళ్లు''

''చుట్టాలతో పెద్ద టచ్ లేదు వాడికి. ఇంట్లో చిన్నవాడవడంవల్ల భార్య తరపు ఒక్కడే బావమరిది చిన్నవాడు. మామగారు కట్నం కానుకలతోపాటు కూతురికి బంగారం, పొలం కూడా ఇచ్చారు''

''మరి?''

''ఎందుకా గొడవ? దాని కాలం, తీరింది పోయింది''

''అవునవును. ఏ బాధా లేకపోతే నువ్విలా తాగుతావా?''

ఒక్కమారుగా రామం ఏడ్చాడు.

''చిట్టితల్లి అకారణంగా చనిపోయింది''

''చచ్చిపోలా. చంపేశారు''

''ఏదోలే. చచ్చిపోయింది. ఎప్పుడూ పెద్దనాన్నా పెద్దనాన్నా అంటూ ఒళ్లో వచ్చి కూర్చునేది''

రామం దుఃఖం ఆపడం కష్టమయింది.

ఓదార్చుతున్నట్లుగా భుజం మీద చెయ్యివేశా.

''విజ్జా, కుట్టి స్వంత అప్పచెల్లెళ్లుగా ఆడుకునేవాళ్లు. కుట్టి ఎక్కడికో వెళ్లిందని విజ్జా అనుకుంటోందిగానీ చచ్చిపోయిందనుకోవడంలేదు.''

''అవును. కుట్టికి వంటినిండా బంగారం వున్నా విజ్జాకి నగలు లేకపోయినా విజ్జా నేమరల్



## రంభతో పోటీ లేదు

రవళి లావు తగ్గిందోచ్! 'పెళ్లాడి చూపిస్తా', 'జాబిలమ్మ నీకు అంత కోపమా?' చిత్రాలలో మనం స్లిమ్‌గా తయారయిన రవళిని చూడొచ్చు. అన్నట్లు ప్రస్తుతం రవళికి ఆఫర్స్ బాగా వస్తున్నాయని చెప్పింది. తెలుగులో మూడు, తమిళంలో మూడు, హిందీలో ఒకటి-మొత్తం ఏడు చిత్రాలలో నటిస్తుందట. 'మరి రంభతో పోటీలో వెనుకబడ్డట్టున్నారు?' అంటే 'అవన్నీ వట్టి పుకార్లేనండి. రంభతో నాకు పోటీ ఏంటి? అవన్నీ గిట్టనివాళ్ళు పుట్టించిన పుకార్లు' అంటూ మాటలు డైవర్ట్ చేసింది. 'అసలు ఇద్దరు హీరోయిన్లు వున్న సినిమాలలో నటించడం వలనే తన కెరీర్ పాడయిందంట. అందువల్లే ఇకమంచి ఇద్దరు హీరోయిన్లు వున్న సినిమాలలో పాత్ర ఏమిటో, ఆ పాత్ర ప్రాముఖ్యం ఏమిటో తెలుసుకున్నాకే నటిస్తానంది'. మళ్లీ ఇలాంటి కొత్త లిటిగేషన్ అంటే, మరోసారి మరికొన్ని అవకాశాలు కోల్పోవడమే! మనతో అలా అంటుందిగానీ, రవళి నిజంగా అంత అమాయకురాలేం కాదండోయ్!

-జె.వి.బాబు

బ్యూటీవల్ల కుట్టీని ఔట్‌బిట్ చేసేది.''

''అదేంలేదు. కుట్టీ అందానికి ఆ డ్రెస్సులు, నగలు ఇంకా అందాన్నిచ్చేవి''

''కానీ ఆ డ్రెస్సులు, ఆ నగలు వేస్తే విజ్జూ ఇంకా అందంగా వుంటుంది.''

''అవును... ఏమిటి ఈ కబుర్లు? కుట్టీ చచ్చిపోయిన విషాదంలో ఆ ఆలోచనలే అసహ్యంగా ఉన్నాయి''

''అవునూ విజ్జూని పెంచుకోవచ్చుగా శేఖర్? రెండు కుటుంబాలకు ఒక్కతే ఆడపిల్ల''

''మా మరదలు ఒప్పుకోదు''

''ఒప్పుకోక ఏం చేస్తుంది? ఆపరేషన్ కూడా చేయించుకుంది.''

''...''

''అప్పుడు తన కూతురితో ఇంకొకరు సమానంగా ఉండడానికి ఒప్పుకుని వుండకపోవచ్చుగానీ ఇప్పుడు...''

''వాడు మాత్రం పెళ్లానికి సర్ది చెప్పుకోలేక పోయాడా?''

''అందుకు చిన్నపిల్లని చంపడానికి నీకు చేతులెలా వచ్చాయి రామం?''

నా ప్రశ్న సూటిగా తగిలింది.

''రవీ!''

''రామం! నేను గ్రహించలేననుకున్నావా?'' నా అనుమానాన్ని దృఢంగా వెలిబుచ్చా నిజాన్ని రాబట్టడానికి.

''అవును. నేనే చంపా. వాడ్ని ఎంతో ప్రేమగా చూశా. మంచి సంబంధం. కట్నకానుకలతో పెళ్లిచేశా. వాడి కూతురు ఒళ్లంతా నగలతో తిరుగుతూ నా కూతురు బీదపిల్లలా తిరుగుతుంటే నా కూతురిని దత్తత తీసుకోమన్నా, సమానంగా చూసుకోమన్నా కాదన్నాడు. నా భార్య కళ్లల్లో దైన్యం, నా పిల్లలో చిన్నతనం భరించలేకపోయా. అందుకే గొంతు నులిమి చంపా. ఇప్పుడు నా కూతురిని పెంచుకోక ఏం చేస్తాడు?''


''మరి ఆ ఫోనులు?''

''వాడి కూతురు ఏమైందో తెలియక మదనపడుతుంటే భరించలేకపోయా''

''ఏం గుండెల్లోంచి ప్రేమ తన్నుకువచ్చిందా?''

''వాడు నా తమ్ముడు. కూతురికోసం ఏడుస్తుంటే చూడలేకపోయా''

''అవును. అందుకే దారిలో మంచినీళ్లిచ్చావ్. చంపేముందు కూడా భోజనం పెట్టించావ్''




''రవీ''

''రామం! రక్తసంబంధం అది. నీ కూతురిని పెంచుకోనన్న కక్షతో నీ కూతురికంటే ఎక్కువ ఆకర్షణీయంగా వుందన్న కార్పణ్యం ఒకవైపు, రక్తసంబంధం మరోవైపు- మంచి చెడు మధ్య ఘర్షణ. చెడు మంచిని అధిగమించినప్పుడు నీ చేత ఆ హత్య చేయించింది. కానీ రక్తంలోని అణువణువూ నిన్ను దహించివేస్తోంది''

''రవీ! అది నా కూతురే. తమ్ముడి కూతురు కూతురు కాదా. నా చిన్న కూతురిని చంపుకున్నా... మాకింకో కూతురుంది'' ఉన్మాదిలా మాట్లాడుతున్నాడు రామం.

మెంటల్ పర్వర్షన్‌కి పరాకాష్ట.

''అవునన్నయ్యా! మనకో కూతురు. దానికి నా కూతురిని చంపావ్.'' అప్పుడే ప్రవేశించిన శేఖర్ గొంతులో బాధ, కోపం.


''తమ్ముడూ!''

''ఎంత పని చేశావ్ అన్నయ్యా! నీ అనవసరపు అనుమానాలతో కుట్టీని పొట్టనబెట్టుకున్నావు. నా భార్య ఏమనుకుంటుందోనని నీతో విజ్జూని పెంచుకోవడానికి ఒప్పుకోలేదు. కానీ విజ్జూ పేరున పది లక్షలు ఫిక్స్‌డ్ చేశా. కుట్టీకున్న నగలన్నీ చేయించా. నెమ్మదిగా నీకు చెబుదామనుకున్నా. కుట్టీ పోయిన వెంటనే నా భార్య మనకి విజ్జూ వుందిగా అన్నది. నా భార్యను నువ్వే కాదు, నేను కూడా అర్థం చేసుకోలా. ఎవరి అనుమానాలు వాళ్లు మనసులో వుంచుకుని ఫ్రీగా మాట్లాడుకోలా. రక్త సంబంధం వున్న మనం విశాలంగా ఆలోచించుకోలేదుగానీ ఏ రక్తసంబంధం లేకపోయినా నా భార్య నీ కూతురిని తన కూతురుగా చూసుకుంది. మన భార్యలు కలవరని మనం ఊహించుకుని మనం కలవం. దూరంగా వుంటే దగ్గరవుతామనుకుని ఫాల్స్ థింకింగ్స్ చేసి అన్నదమ్ములు దూరం దూరంగా వుంటాం. ఎక్కడి నుంచో మన ఇళ్లల్లోకి వచ్చినా తోడికోడళ్లు కలిసేవుంటారు'' శేఖర్ చాలా ఆవేశంగా చెప్పుకుపోతున్నాడు.

''శేఖర్! రామం అన్నయ్య నేరం చేసి వుండవచ్చుగానీ అతని వైపు నుంచి ఆలోచిస్తే న్యాయబద్ధమే. తన కూతుర్ని డబ్బున్న పిల్లగా చూడాలనుకున్నాడు. అడ్డుగా వున్నా నీ కూతుర్ని తొలగించుకున్నాడు. ఇప్పుడు నీ కూతుర్ని తన కూతురులో చూసుకుంటున్నాడు. ఇదొక అమెరికన్ లైఫ్ కల్చర్'' అప్పుడే చదివిన మేగజైన్‌లో వాక్యాలని ఉటంకిస్తూ చెప్పాను.

''రామం చేసింది తనవైపు నుంచి న్యాయబద్ధం కావచ్చుగానీ నేరం చట్టరీత్యా నేరమే. నేరం న్యాయబద్ధమైనా చట్టబద్ధం కూడా'' అప్పుడే ప్రవేశించిన జాన్ రామం చేతులకు సంకెళ్లు వేశాడు.

రామం తప్పు ఒప్పుకున్నట్టుగా చేతులు చాపాడు.





## పాపం నగ్మా!

ఎప్పటిలానే మరో అందాల తార మగాడిని నమ్మి మోసపోయింది. ఈసారి మోసపోయిన ఆ తార పేరు 'నగ్మా!'. ఆమె 'శరత్‌కి, నాకు మధ్య జరిగిందేదో జరిగిపోయింది. ఇప్పుడు నేను కొత్తజీవితాన్ని మొదలుపెట్టబోతున్నాను' అంటూ స్టేట్‌మెంట్ కూడా యిచ్చేసింది. రెండేళ్ళక్రితం శరత్‌కుమార్ వరుస ఫ్లాపులతో డల్‌పొజిషన్‌లో వుండేవాడు. అప్పట్లో నగ్మా తెలుగు, తమిళ రంగాలలో 'నెంబర్‌వన్' పొజిషన్ కోసం పోటీలుపడుతూ వుండేది. శరత్‌ను చూసి నగ్మా జాలిపడింది. దగ్గరయింది. చివరికి అతడి కోసం తన కెరీర్‌ని నాశనం చేసుకుంది. ఇప్పుడు శరత్ హీరోగా ఎప్పటి పొజిషన్‌కి చేరుకున్నాడు. మరోవైపు నగ్మా అవసరమూ, ఆమె మీదున్న మోజూ తీరిపోయాయి. అందుకే దూరమయిపోయాడు. అందుకే నగ్మా అంటోంది, 'మగవాడు మొదట్లో ఆడదాన్ని ఆకాశంలోకి తీసుకెళ్తాడు. సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు చూపిస్తాడు. అవసరం తీరాక అక్కడినుండి కింద పడేస్తాడు' అని.

-జె.వి.బాబు